తాంసి : కప్పర్ల పాఠశాలలో బతుకమ్మకు పూజలు చేస్తున్న హెచ్ఎం ఆనంద్ , సిబ్బంది

నార్నూర్ : జామడ ఆశ్రమ పాఠశాలలో బతుకమ్మకు పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు,విద్యార్థినులు

పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 12 : ఆదిలాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చి మహిళా ఉపాధ్యాయులతో కలిసి ఆడి పాడారు. నేటి నుంచి దసరా సెలవులు ఉండడంతో విద్యా సంస్థల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించి నట్లు వారు తెలిపారు.

మావల జడ్పీ పాఠశాలలో..

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 12 : మావల మండలంలోని జడ్పీ పాఠశాలలో గురువారం నిర్వహించిన ముందస్తు బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు నారాయణ, ఉపాధ్యాయులు నాగేంద్ర, రమేశ్‌బాబు, ప్రతాప్, ప్రవీణ్, ప్రేమ్‌సింగ్ పాల్గొన్నారు.

జైనథ్ మండలంలో..

జైనథ్, అక్టోబర్ 12 : మండలంలోని కాన్పమేడిగూడ(ఆర్) పాఠశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ సందడి నెలకొన్నది. ఈ సందర్భంగా తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ తెలంగాణ సంస్కృతిని చాటారు. అనంతరం సమీప సాత్నాల ప్రాజెక్టులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యవాన్ చిక్టె, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కొనిగెల నారాయణ, ఉపాధ్యాయులు మంజుష, జ్యోతి, వసుధ, సంతోష్, పెంటపర్తి ఊశన్న, భవానీ ఆనంద్, ప్రకాశ్, భూమయ్య, నాందేవ్, దేవిదాస్, కృష్ణ మూర్తి, గ్రామస్తులు లక్ష్మి, కమల, విద్యార్థులు పాల్గొన్నారు.

బేల మండలంలో..

బేల, అక్టోబర్ 10 : మండలకేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థినులతో కలిసి ఎస్ఐ రాధిక బతుకమ్మ ఆడారు. అంతకు ముందు గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాంసి మండలంలో..

తాంసి, అక్టోబర్ 12 : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కప్పర్ల జడ్పీ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి బతుకమ్మలు పేర్చి ఒకచోట పెట్టి ఆడిపాడారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయుడు ఆనంద్, ఉపాధ్యాయులు కిష్టన్న, శ్రీనివాస్, డ్రాయింగ్ మాస్టర్ తొగరి సురేందర్, పీఈటీ యశోదర, సునీత, రవీందర్, సంతోష్ పాల్గొన్నారు.

గాదిగూడ, నార్నూర్ మండలాల్లో..

నార్నూర్, అక్టోబర్12 : గాదిగూడ, నార్నూర్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం ముందస్తు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ పూజలు చేశారు. బతుకమ్మ పాటలతో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఆడిపాడుతూ నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అనంతరం గ్రామ సమీపంలో చెరువులో నిమజ్జనం చేశారు. హెచ్ఎంలు చౌహాన్ నెహ్రూ, దుర్వా దేవ్‌షా, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నప్పారెడ్డి, జాదవ్ విఠల్, ప్రియాంక, వందన, ఉపాధ్యాయులు, విద్యార్థునులు ఉన్నారు.

మాస్టర్‌మైండ్ పాఠశాలలో..

ఎదులాపురం,అక్టోబర్12: పట్టణంలోని మాస్టర్‌మైండ్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్నాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆడిపాడారు.

ఆదిలాబాద్ రూరల్ : బతుకమ్మ పాటలపై నృత్యం చేస్తున్న విద్యార్థినులు

జైనథ్ : సాత్నాల ప్రాజెక్టులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినులు

బేల : బతుకమ్మకు పూజలు చేస్తున్న ఎస్ఐ రాధిక

చర్యలు తీసుకోవాలి

భీంపూర్,అక్టోబర్12: మండలం అర్లి(టీ) గ్రామానికి చెందిన దప్కల నవనీత్, నిఖిత దంపతుల కుమారుడు ఆర్య న్ (7) ఆదిలాబాద్‌లోని ఒక ప్రైవేట్ హాస్టల్‌లో ఒక టో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 9న జ్వరతో మృతి చెందాడు. ఈ విషయంలో సంబంధిత యాజమాన్యం ,వార్డెన్లు నిర్లక్ష్యంగా వ్యవహరించ డంతోనే బాలుడు మృతి చెందాడని తల్లిదండ్రులు, గ్రామస్తులు గురువారం డీఈవో ప్రణీతకు వినతిపత్రం అందజేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకో వాలని కోరామని వారు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారి లో ఉల్లాస్ దేశ్‌ముఖ్, విఠల్, నితిన్, అంబా రావు తదితరులు ఉన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 12 : ఆదిలాబాద్ పట్టణంలోని టీఎన్జీవోస్ గార్డెన్‌లో పట్టణానికి చెందిన స్విమ్మింగ్ కో చ్ కొమ్ము కృష్ణ పుట్టినరోజు సందర్భంగా గురువారం రక్తదా న శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పలువురు యువకులు స్వ చ్ఛందంగా రక్తదానం చేశారు. అతిథులు వారిని అభినందించారు. రక్తదానంపై అపోహలు వీడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని వైద్యులు సూచించారు.

అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

భీంపూర్,అక్టోబర్12: అడవులు, వన్యప్రాణుల సంరక్షణ బాధ్యత అందరిదని టాస్క్‌ఫోర్స్ ఎఫ్ఆర్వో వాహబ్ హైమద్ అన్నారు. మండలంలోని తాంసి(కే) , గొల్లగఢ్ శివారు అటవీప్రాంతం , గ్రామాలను స్థానిక అధికారులు, సిబ్బందితో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా తాంసి (కే)లోఅవగాహన కల్పించారు. సరిహద్దు పెన్‌గంగ పరీవాహక అటవీప్రాంతానికి గతంలో మహారాష్ట్ర అభయారణ్యాల నుంచి పెద్ద పులులు వలస వచ్చి తిరిగి వెళ్లాయని గుర్తుచేశారు. చిరుత ,పెద్ద పులి సంచారం ఉంటే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. రైతులు చేలలో అడవిపందుల బారి నుంచి పంట రక్షణకు ఎట్టి పరిస్థితిల్లోనూ విషపు గుళికలు, కరెంట్ ఫెన్సింగ్ పెట్టవద్దని సూచించారు. పులి దాడిలో పశువులు మృతి చెందితే ప్రభుత్వం పరిహారం అందిస్తున్నాదని చెప్పారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే తమకు , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆయన వెంట ఎఫ్ఆర్వో గులాబ్ , ఎఫ్ఎస్‌వో అహ్మద్‌ఖాన్ , సిబ్బంది సాయికుమార్, సృజన్‌కుమార్ , స్థానికులు ఉన్నారు.

తాంసి (కే)లో అవగాహన కల్పిస్తున్న టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

నంబర్ లేని వాహనాలు నడిపితే చర్యలు

ఇంద్రవెల్లి,అక్టోబర్12 : నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ దుబ్బాక సునీల్ హె చ్చరించారు. మండలకేంద్రంలో గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. నంబరు లేని 15 వాహనాలను స్వాధీనం చేసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ట్రా ఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

స్వాధీనం చేసుకున్న వాహనాల వద్ద ఎస్ఐ సునీల్

గ్రామాలను శుభ్రంగా ఉంచాలి

వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఉట్నూర్, అక్టోబర్12 : గ్రామాలను శుభ్రంగా ఉంచాలని డీపీవో భిక్షపతిగౌడ్ అన్నారు. మండలంలోని తాండ్రా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ బుధవారం చేపట్టిన ఫీవర్ సర్వేలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు నివారణకు అధికారులు, జీపీ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా శ్యాంపూర్ వైద్యుడు సందీప్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో ఎంపీవో మహేశ్, హెచ్ఈవో గోకుల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీస్ జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం

ప్రేమేందర్‌ను సన్మానిస్తున్న నాయకులు

తలమడుగు, అక్టోబర్ 12 : ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా గొంటిముక్కుల ప్రేమేందర్‌ను ఇటీవల ఎన్నుకున్నారు. దీంతో మండలకేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం ప్రేమేందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రేమేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారాలతో ఇంకా ముందుకు వెళ్దామన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, రామన్న, ప్రసాద్, గంగన్న, రాజు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో 'మేరీమాటీ మేరాదేశ్'

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.శ్రీనివాస్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 12 : 'మేరీమాటీ-మేరాదేశ్' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సైన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అమృత కలశ యాత్ర బ్లాక్ స్థాయి కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా విద్యార్థులు వారి ప్రాంతాల్లో నుంచి సేకరించిన మట్టిని కలశాల్లో ఉంచి ఎన్ఎస్ఎస్ పీవోల ద్వారా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.శ్రీనివాస్‌కి అందజేశారు. అనంతరం పంచ్ ప్రణ్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు దయాకర్, అష్రఫ్ అలీ, అధ్యాపకులు రడాపు సంతోష్ కుమార్, రఘునాథ్, అనిత, ప్రతాప్ సింగ్, జ్యోత్స్న, నర్సింగరావ్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ..

బోథ్, అక్టోబర్ 12: మండలకేంద్రంలోని వాగ్దేవి డిగ్రీ, జూనియర్ కళాశాలలకు చెందిన వలంటీర్లు జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో గురువారం కలశ యాత్ర నిర్వహించారు. అమరులైన సైనికుల కోసం ఢిల్లీలో నిర్మించనున్న స్మృతి వనం నిర్మాణం కోసం గ్రామాలకు వెళ్లి మట్టిని సేకరిస్తున్నారు. తెచ్చిన మట్టిని స్మృతి వనం పనుల కోసం పంపనున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు ప్రవీణ్‌రెడ్డి, కార్తీక్, ముత్యం, సతీశ్, ప్రసాద్, స్వామి, మహేశ్, ప్రసాద్, వలంటీర్లు పాల్గొన్నారు.